టీ -సేఫ్ అప్ గురించి వరంగల్ షీ టిమ్ వారి అవగాహనా సదస్సు

వరంగల్ ఆగష్టు 05 (వాయిస్ టుడే) నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు అవగాహన పెంచుకొని జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మరియు వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ అన్నారు. సుందరయ్య గవర్నమెంట్ హై స్కూల్ లో దాదాపు 100 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. టీ -సేఫ్ యాప్ ప్రాముఖ్యత,ఉపయోగాలు గురించి మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలనీ అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేయాలనీ చేసినవారి వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. మహిళలుకు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ గవర్నమెంట్ హై స్కూల్ ఇంచార్జి నర్సింగమూర్తి మరియు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శ్రీలత, రాజు, శ్రీధర్ గ మరియు షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ,కానిస్టేబుల్ కంచి వంశీకృష్ణ హాజరైనారు.

ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ నరేంద్రను కలిసిన దస్తా లేఖరులు

వరంగల్ ఆగష్టు 05 (వాయిస్ టుడే) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు నూతనంగా సబ్ రిజిస్ట్రార్ గా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి బదిలీపై వచ్చిన నరేంద్రను అలాగే సీనియర్ అసిస్టెంట్ గా వచ్చిన వెంకట్ ను సోమవారం నాడు దస్తాలేఖరులు కలిశారు.ఈ సందర్భంగా వారికీ పూల బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి అలాగే మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో దస్తా లేఖరుల సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, బొడ్డు శ్రీనివాస్, మారబోయిన రాజు, రామకృష్ణ, కోమాకుల రాజేష్, శివ కుమార్, చందు, చందర్, సిహెచ్ రమేష్, సాయి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన జిల్లా న్యాయవాదులు

వరంగల్ ఆగష్టు 05 (వాయిస్ టుడే) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు నూతనంగా ఖమ్మం నుండి బదిలీ పై వచ్చి సోమవారం నాడు సబ్ రేజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన జి.నరేంద్ర ను జిల్లా న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శామంతుల శ్రీనివాస్, మేరుగు సుభాష్, ఓంప్రకాష్, ఓదెల నర్సింగం,ప్రభాకర్, పూస రవీందర్ తదితరులు ఉన్నారు.

స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

వరంగల్ (వాయిస్ టుడే) ఆగస్టు 5 తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో పరిశుభ్రత లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పాఠశాలల్లో పరిశుభ్రత కోసం నిధులు విడుదల చేసింది. 30మంది లోపు విద్యార్థులున్న స్కూళ్లకు రూ.3వేలు, 31-100 .6, 101-250 ఉంటే రూ.8వేలు, 251-500 మంది ఉంటే రూ. 125, 501-750 5.153, 750 మంది కంటే ఎక్కువ ఉన్న స్కూళ్లకు రూ.20వేల చొప్పున 10 నెలల నిధులు ఒకేసారి రిలీజ్ చేసింది.

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అమలు చేయాలి

తొర్రూరు, ఆగస్ట్ 5 వాయిస్ టుడే : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం తొర్రూరు లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం అధిక నిధులు కేటాయించాలని, ఎస్సీ ఉప కులాలైన మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి 750కోట్లు కేటాయించాలని , అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతీ కుటుంబానికి 12లక్షల ఆర్థిక సహాయం అందించాలని,ప్రతీ ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్లు నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం అందించాలని, ఎస్సీ యువత కు స్వయం ఉపాధి కై సబ్సిడీ రుణాలకు సంవత్సరానికి 1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, కిన్నెర యాదగిరి,మూల శేఖర్,గట్టు రాంబాబు,గంధం రాజు, గట్ల భరత్,రాయపురం రాజకుమార్,ఛలపతీ రాజ్,నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్,నూకల నవీన్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శివ, భూక్యానాగేష్, కె రాంమ్మూర్తి,బబ్లూ, వెంకటరత్నం పాల్గొన్నారు.

మెగా పవర్ యువ సేన సేవా-కార్యక్రమం, స్నేహితుల-దినోత్సవ వేడుక

తొర్రూర్ ఆగష్టు 05 వాయిస్ టూడే: మెగా పవర్ యువ సేన పట్టణ ఉపాధ్యక్షుడు గద్దల అశోక్ ఏ కార్యక్రమం చేసిన నిస్వార్థం గా సేవ చేసే వాడు.కొద్ది కాలం క్రితం కారు ప్రమాదం నుంచి మృత్యుంజయుడి గా బయట పడి ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నాడు,ఫ్యాన్స్ అంటే కేవలం కొత్త సినిమాలు విడుదల ఐనప్పుడు సందడి చేయడం కాదు,గద్దల అశోక్ సోదరుడి కి మేమున్నామంటూ సోదరుడి జన్మ దినోత్సవం సందర్భంగా మెగా పవర్ యువ సేన ఆధ్వర్యంలో చిరు నగదు సహాయం చేసి కేక్ కట్ చేసి శాలువ తో సత్కరించారు. కార్యక్రమం లో మెగా పవర్ యువ సైన్యం కొండ్లె ఉమేష్, జక్కుల శంకర్, ప్రసాద్, గట్ల.సతీష్, మహమూద్ మాలిక్,చింతల మధు, పోరండ్ల.సందీప్, జలకం. శివకుమార్,కోట.వెంకట్,రాజశేఖర్,అనిల్,నడిగడ్డ.శైలజ,తదితరులు,పాల్గొన్నారు.

తొర్రూర్ మండల విశ్వ బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక

తొర్రూర్ ఆగష్టు 05 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం లోని విశ్వ బ్రాహ్మణ పురోహిత అర్చక ఆధ్వర్యం లో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది సోమవారం రోజున మండలం లోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ప్రాంగణం లో విశ్వ బ్రాహ్మణ పురోహిత సంఘం మండల ఎన్నికలు జిల్లా సంఘం ఆధ్వర్యం లో బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు సభాధ్యక్షతన జరిగినాయి. దీనికి ముఖ్య అతిథి గా విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షుడు దూది కట్ల ప్రకాశా చార్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండోజు వాసుదేవా చార్యులు,మండల అధ్యక్షుడు గా బ్రహ్మశ్రీ రామగిరి విక్రమ్ శర్మ ని,ప్రధాన కార్యదర్శి గా బ్రహ్మశ్రీ రాగి ఈశ్వర ప్రసాద్ శర్మ ని,కోశాధికారి గా బ్రహ్మశ్రీ ఇటికేల రాజేంద్రప్రసాద్ శర్మ గా ఏకగ్రీవంగా ఎన్ను కొని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భం గా నూతనం గా ఎన్నికైన కమిటీ వారు తమ ఎన్నిక కు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియ జేశారు.సమావేశం లో,కాసోజు.బ్రహ్మాచార్యులు,పబ్బోజు ప్రవీణ్ శర్మ, దాసరోజు రామాచార్యులు, యెదులాపురం. సోమేంద్రాచార్యులు, ఆలయ,అర్చకుడు, రాగి.భాస్కరాచార్యులు, ఆలయ చైర్మన్ కల్లూరు.నాగేంద్రాచార్యులు పలువురు వాస్తు-జ్యోతిష పురోహితులు, తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేష్టమైనవి.డా.శృతి

తొర్రూర్ ఆగష్టు 05 వాయిస్ టూడే: పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు శ్రేష్టమైనవని డా.శృతి తెలియ చేశారు.తల్లి పాల వారోత్సవాల లో భాగం గా అమ్మాపురము గ్రామము లో ఐసిడిఎస్ అంగన్ వాడి సెంటర్ లో ఏర్పాటు చేసిన తల్లి పాల వారోత్సవాని కి ముఖ్య అతిథి గా హాజరైన డా.శృతి మాట్లాడుతూ.,పుట్టిన ప్రతి బిడ్డ కు తల్లి పాలు చాల శ్రేష్టమైనవని పుట్టిన గంట లోపే బిడ్డ కు ముర్రు పాలు పట్టించాలని తెలియ చేశారు.గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటూ తమ పిల్లల కు ఆరోగ్యకరమైన జన్మ ను ఇవ్వాలని అందుకు సమీపం లో గల అంగన్ వాడీ సెంటర్ ల లో లేదా ప్రభుత్వ హెల్త్ సెంటర్ ల లో సలహాలు,సూచన లు తీసు కోవాలని వారు తెలియచేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి గర్భిణీ స్త్రీ సద్వినియోగం చేసు కోవాలని వారు తెలియ చేశారు.కార్యక్రమము లో అంగన్ వాడీ టీచర్ లు ఎం పద్మావతి,కవిత,సరోజన, అలివేలు,ఆశా వర్కర్ లు ఎం దీపిక,ఉపేంద్ర,శ్రీలత,గర్భిణీ స్త్రీలు,చిన్న పిల్లల తల్లులు,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఇన్స్పైర్ అవగాహన సదస్సు

కరీంనగర్ ఆగష్టు 05(వాయిస్ టుడే)స్థానిక ఫిలిం భవన్ హాలులో ఇన్స్పైర్ మనక్ అవార్డు2024-25 నామినేషన్ల అవగాహన కొరకు ఉపాధ్యాయులకు సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం జిల్లా సైన్స్ అధికారి అధ్యక్షతన జరిగింది సమావేశాన్ని ఉద్దేశించి క్వాలిటీ కంట్రోల్ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఇన్స్పైర్ మనాక్ 2024-25 నామినేషన్ల ప్రక్రియ ను వేగవంతం చేస్తూ చివరి రోజు వరకు చూడకుండా సెప్టెంబర్ 15వ తేదీ లోపు పూర్తిచేయాలని ఆదేశించడం అయినది. గత సంవత్సరంలో వివిధ సైన్స్ కాంపిటీషన్ లలో సాధించిన విజయాలను సమీక్షిస్తూ ఈ విద్యా సంవత్సరానికి గాను మరింత ఉత్సాహంగా అన్ని సైన్స్ కార్యక్రమాలలో పాల్గొని జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచే విధంగా పని చేయాలని సూచించారు. నూతనత్వం, సృజనాత్మకతతో ఉండి సామాజిక అవసరాలను తీర్చే విధంగా విద్యార్థులచే వివిధ ప్రాధాన్యత కలిగిన అంశాలపై ప్రాజెక్టులను ఎన్నుకొని ప్రతి పాఠశాల నుండి 5 బెస్ట్ ఐడియాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఆదేశించడం అయినది. కరీంనగర్ జిల్లాలోని మండల విద్యాధికారులు, జెడ్పి/ గౌట్ ప్రధానోపాధ్యాయులు, కే జీ బి వి స్పెషల్ ఆఫీసర్, టి ఎస్ ఎం ఎస్ ప్రిన్సిపాల్స్ , ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షులు, సైన్స్ ప్రోగ్రాం ఆర్గనైజర్స్ అందరూ సమన్వయంతో పనిచేసి ఈ సంవత్సరం మన జిల్లా నుండి 1500 వినూత్న ఐడియాలను ఇన్స్పైర్ నామినేషన్ చేయాలని టార్గెట్ పెట్టుకొని పని చేయాలని ఆదేశించారు. గౌరవనీయులు శ్రవణ్ కుమార్ టి ఎస్ ఐ సి మేనేజర్ ఆపరేషన్స్ (టీఎస్ ఐ సి) మెంటార్ ఐడియాఇన్నోవేషన్ గురించి దాదాపు ఒక గంట 30 నిమిషాల పాటు పి పి టి ప్రజెంటేషన్ చేసి ఉపాధ్యాయులను అవగాహన చేయడం జరిగింది. సమావేశ సమన్వయకర్త డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ చాడ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ సెక్టోరల్ కోఆర్డినేటర్ కే. అశోక్ రెడ్డి , డీసీఇబీ సెక్రెటరీ స్వదేశ్ కుమార్. ఓపెన్ స్కూల్ సెక్రెటరీ నాగేశ్వరరావు, టి బి ఎస్ ఎఫ్ అధ్యక్షులు గంగారం, రిసోర్స్ పర్సన్, వి.ఆంజనేయులు,డాక్టర్ వేణుగోపాల్ మరియు సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జమ్మికుంట 19వ వార్డులో స్వచ్ఛదనం- పచ్చదనం

జమ్మికుంట ఆగస్టు 5 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి 19 వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమాన్ని దేశిని స్వప్నకోటి వైస్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈరోజు నుండి ఐదు రోజుల వరకు "స్వచ్ఛదనం పచ్చదనం" అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుంది ఈరోజు రోడ్లు శుభ్రపరచుట, దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ నీళ్లు నిలున్నకాడ వేయడం, అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడం, వ్యక్తిగత పరిశుభ్రత సీజన్ వ్యాధులు రాకుండా ఉండడం కోసం అవగాహన కల్పించడం పలు అంశాలపై ఈరోజు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ శ్రీకాంత్ 19 వ వార్డు ఆర్పీలు జేరిపోతుల సృజన ఎండి భాను అంగన్వాడి టీచర్ రామా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మున్సిపల్ జవాన్ కిరణ్ మున్సిపల్ సిబ్బంది వాడ ప్రజలు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

సుల్తానాబాద్ పెద్దపెల్లిజిల్లా ఆగస్టు5(వాయిస్ టుడే) తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని డాక్టర్ శ్రీజ పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ పరిధిలోని పూసాల లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టగానే తల్లి ముర్రు పాలు త్రాగిస్తే చాలా శ్రేయస్కరమని ముర్రుపాలు విధిగా తల్లులు బిడ్డకు పట్టాలని సూచించారు.అలాగే తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార నియమనిబంధనలు వివరించారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో వినోద శారద పద్మ వసంత సుభాషిని అంజలి సుజాత తల్లులు చిన్నారులు పాల్గొన్నారు..

నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శోభాశంకర్

సుల్తానాబాద్ ,పెద్దపల్లి జిల్లాఆగస్టు5(వాయిస్ టుడే) సుల్తానాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్ గా హైదరాబాద్ సిడిఎంఏ మిషన్ డైరెక్టర్ మెప్మా విభాగం నుండి వచ్చిన శోభాశంకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి, రాజమల్లును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. గతంలో సుల్తానాబాద్ లో కమిషనర్ గా విధులు నిర్వహించిన కట్ల వేణు మాధవ్, కరీంనగర్ కు బదిలీ కాగా హైదరాబాదు నుండి వచ్చిన శోభ శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు.